ఎల్బీనగర్ జడ్సీగా ముకుందరెడ్డి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 21: జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా ముకుందరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా ఉన్న పంకజ సెలవుపై వెళ్లడంతో ఆమె స్థానంలో ముకుందరెడ్డికి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు స్వీకరించారు.

సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాస్‌రెడ్డి

ఆర్కేపురం, ఫిబ్రవరి 21: సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన శ్రీనివాస్‌రావు మల్లీ జోన్‌కు బదిలీ కాగా, నాచారం ఇండస్ట్రీ ప్రాంతంలో పనిచేసిన నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి సరూర్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

స్వర్గీయ సుధీర్‌కుమార్ చిరస్మరణీయుడు

పీఅండ్‌టీ కాలనీ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ పుంజాల సుధీర్‌కుమార్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 21: మలక్‌పేట్ మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ పుంజాల సుధీర్‌కుమార్ చిరస్మరణీయుడని పలువురు నాయకులు తెలిపారు. బుధవారం గడ్డిఅన్నారం డివిజన్ పీఅండ్ టీకాలనీ చౌరస్తాలో స్వర్గీయ పుంజాల సుధీర్‌కుమార్ 64వ వర్ధంతి కార్యక్రమాన్ని అనంతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి సుధీర్‌కుమార్ చేసిన సేవలను నాయకులు కొనియాడారు. సుధీర్‌కుమార్ ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్దార్ పుటం పురుషోత్తంరావు, కోట్ల శ్రీనివాస్ పటేల్, బద్దుల వెంకటేశ్ యాదవ్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్, పులిపాటి త్రివేది, తోట రాజు, ఆరె క్రాంతి, చక్రం నాగరాజు, మాలి కరుణాకర్, ఎడ్ల శివ, పుటం విజయేందర్, చిరంజీవి, వెంకటేశ్వర్లు, బండారి శ్రీనివాస్, అంజయ్య, కాసాని వేణుగోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పి.సుధీర్‌కుమార్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కో-ఆర్డినేటర్ అమిందాల మదన్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మీనగర్ కాలనీ సాయిబాబా దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సుధీర్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

– సైదాబాద్, ఫిబ్రవరి 21

దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల మృతులకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, శ్రీశైలం యాదవ్ తదితరులు

పేలుళ్లకు పదకొండేండ్లు

దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్ వద్ద నివాళులర్పించిన నేతలు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 21: దిల్‌సుఖ్‌నగర్‌లో జరిగిన జంట బాంబు పేలుళ్ల ఘటనకు పదకొండేండ్లయ్యింది. ఈ బాంబు దాడుల ఘటనలో మరణించిన వారికి ప్రతి సంవత్సరం దిల్‌సుఖ్‌నగర్ కోణార్క్ థియేటర్ వెళ్లే మార్గంలో నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా గడ్డిఅన్నారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాంబు దాడిలో మరణించిన వారికి నివాళులర్పించారు. తీవ్రవాదుల దుశ్చర్యను ఖండించడంతో పాటు దేశమంతా ఒక్కటై తీవ్రవాదాన్ని అంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రవీణ్‌కుమార్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, డివిజన్ అధ్యక్షుడు జక్కల శ్రీశైలం యాదవ్, రమేశ్ ముదిరాజ్, బబ్బురి ఆనంద్‌కుమార్ గౌడ్, రవిచారి, బేర బాలకిషన్, రవీందర్‌రెడ్డి, కృష్ణ, శంకర్, విక్కి గౌడ్, విజయలక్ష్మి, లక్ష్మి, హసినా, ఉషా, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగం నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బాంబు దాడి మృతులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మనోజ్, గణేశ్, కిశోర్, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

షాదీముబారక్ చెక్కులు పంపిణీ

సైదాబాద్, ఫిబ్రవరి 21 : చార్మినార్ మండల పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. బుధవారం పాతబస్తీ ఫంజేషాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 60మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మైనార్టీ ప్రజలకు షాదీ ముబారక్ పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. చార్మినార్ మండల పరిధిలోని కమల్‌నగర్, ఉస్మాన్‌పురా, పర్వాత్‌నగర్, కట్టెలగూడ, షా కాలనీ, చంచల్‌గూడ, అజంపురా ప్రాంతాలకు చెందిన చెందిన మహిళలకు షాదీముబారక్ చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ మండల తాసీల్దార్ కె.నిహారిక, డీటీ మన్సూర్ అలీ, మహ్మద్ రిజ్వాన్, ఎంఐఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు షాదీముబాక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

వక్కలంక శ్రీనివాస్‌రావుకు సన్మానం

ఎల్బీనగర్, ఫిబ్రవరి 21: తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి కార్యదర్శిగా నియమితులైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్‌రావును సమితి ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. బ్రాహ్మణ సమాజానికి అట్టడుగు స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ.. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు దేవుల పల్లి రంగారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అవ్వ లక్ష్మీనర్సింహారావు, ఆర్‌కే దేశ్‌ముఖ్, మంత్రి సునీల్, అక్కినపల్లి పురుషోత్తమరావు, అశోక్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాది

మలక్‌పేట, ఫిబ్రవరి 21: క్రమశిక్షణతో కూడిన విద్య ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తుందని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కృషి చేస్తే తప్పక విజయం వరిస్తుందని దిల్‌సుఖ్‌నగర్ మాస్టర్‌మైండ్స్ కళాశాల జోనల్ అడ్మిన్ ఇన్‌చార్జి ఎస్.వెంకటేశ్వర్‌రావు(ఎస్వీఆర్) అన్నారు. విద్య వికాసాన్ని పెంపొందిస్తుందని, పట్టుదలతో దేనినైనా సాధించవచ్చునని అన్నారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో దిల్‌సుఖ్‌నగర్ మాస్టర్ మైండ్స్ కళాశాలకు చెందిన బి.ప్రీతమ్‌రెడ్డి జాతీయ స్థాయిలో ఐదో ర్యాంక్‌ను, బి.లక్ష్మీప్రసన్న ఎనిమిదో ర్యాంక్‌ను, సీహెచ్.ప్రదీప్ 45వ ర్యాంక్‌ను సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో జోనల్ అడ్మిన్ ఇన్‌చార్జులు ఎస్వీఆర్, ఎస్ఎం. వలీ, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయరెడ్డి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అడ్మిన్ ఇన్‌చార్జి ఎస్ఎం.వలీ, అకాడమిక్ ప్రిన్సిపాల్ ఆంజనేయరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

చంపాపేట, ఫిబ్రవరి 21: కర్మన్‌ఘాట్ నిర్మలానగర్ కాలనీలోని ప్రసన్నాంజనేయ, శివ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం వార్షికోత్సవాల్లో భాగంగా కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో మూడో రోజు బుధవారం పలు ప్రత్యేక పూజలు.. పల్లకీ సేవా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్ నిర్మలానగర్‌లోని ప్రసన్నాంజనేయ శివ సీతారామ చంద్రస్వాములోరి విగ్రహాలకు కలశాధ్యసనము నిర్వహిస్తున్న దృశ్యం

సమగ్ర కులగణన చేపట్టాలని తీర్మాణం చేయడం హర్షణీయం

మన్సూరాబాద్, ఫిబ్రవరి 21: సమగ్ర కులగణన చేపట్టాలని అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాణాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షణీయమని రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేశ్ గౌడ్ తెలిపారు. మన్సూరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ బీసీల సమగ్ర కులగణన జరగలేదని తెలిపారు. కులగణన చేపట్టడం వలన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీ కులాలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఖాజామియా, నాయకులు కుమార్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌లో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంగు వెంకటేశ్ గౌడ్

చెక్కును అందజేస్తున్న డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి

ఖాతాదారులకు లక్ష ఇన్సూరెన్స్

బడంగ్‌పేట, ఫిబ్రవరి 21: మీర్‌పేటలోని గాయిత్రీ బ్యాంక్‌లో ఖాతా తీసుకున్న వారికి లక్షరూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం ఉందని డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి అన్నారు. గాయిత్రీ బ్యాంక్‌లో ఖాతా తీసుకున్న ధన్‌రాజ్ ప్రమాదవశాత్తు మరణించడంతో రూ.1లక్ష చెక్కును ఆయన భార్య జ్యోతికి డిప్యూటీ మేయర్ చేతుల మీదగా అందజేశారు. గాయిత్రీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతా తీసుకున్న వారికి బీమా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. పట్టణ ప్రాంతంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా సేవలు అందిస్తుదంన్నారు. కనీస డిపాజిట్‌తోనే బీమా సౌకర్యం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ శివచంద్రబాబు, కార్పొరేటర్ అనిల్ కుమార్ యాదవ్, దోమలపల్లి ధనలక్ష్మీరాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

సంకెపల్లి సుధీర్‌రెడ్డికి సత్కారం

ఆర్కేపురం, ఫిబ్రవరి 21: తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా నియమితులైన సంకెపల్లి సుధీర్‌రెడ్డిని బుధవారం మైనార్టీ సీనియర్ నాయకుడు ఎస్‌కే మహ్మద్ ఆధ్వర్యంలో ఎర్రమంజిల్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారోజు రామాచారి, జీవీ సోమేశ్వర్‌రావు, హైమద్, ఎండీ రఫీక్ తదితరులు ఉన్నారు.

అనాథ విద్యార్థులకు సాయం

ఆర్కేపురం, ఫిబ్రవరి 21 : ఎల్బీనగర్‌లోని అనాథ విద్యార్థి గృహ విద్యార్థులకు దిల్‌సుఖ్‌నగర్‌లోని పుల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయులు, పదో తరగతి విద్యార్థులు రూ.40వేల విలువగల సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ.. అనాథ విద్యార్థి గృహ విద్యార్థులు గృహంలో ఎలాంటి ఉద్యోగులు లేనప్పటికీ హాస్టల్‌లో అన్ని పనులు విద్యార్థులే చేసుకోవడం విద్యార్థి లోకానికి, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అనాథ విద్యార్థి గృహ అధ్యక్షుడు మార్గం రాజేశ్ తదితరులు ఉన్నారు.

ఫిబ్రవరి 23న ఎల్బీనగర్‌లో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 21: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు పార్లమెంటు క్లస్టర్లలో ఫిబ్రవరి 20 నుంచి చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఈనెల 23 నుంచి ఎల్బీనగర్ అసెంబ్లీ పరిధిలో చేపట్టనున్న విజయ సంకల్ప యాత్ర పోస్టర్‌ను బుధవారం మన్సూరాబాద్, చంద్రపురికాలనీలోని బీజేపీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ ఇన్‌చార్జి గోలి మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, పవన్‌కుమార్, నవజీవన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మాదిగజాతిపై సీఎం రేవంత్‌రెడ్డి వివక్ష

జై భీం యూత్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (నమస్తే తెలంగాణ): మాదిగ జాతిపై సీఎం రేవంత్‌రెడ్డి వివక్ష చూపుతున్నారని జై భీం యూత్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు నడిమిదొడ్డి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. దీనికి కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజికవర్గానికి మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, కేవలం పాలకుల పాలనే అని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంపై పదే పదే ఆరోపణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తుతం చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మాదిగ జాతిపై కాంగ్రెస్ పార్టీ చూపుతున్న వివక్షపై త్వరలో రాష్ట్రంలోని దళిత సంఘాలతో సమావేశమై ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.

ప్రముఖుల వేషధారణలతో ప్రదర్శన నిర్వహించిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నాచం సుధాకర్

విద్యార్థులకు అవగాహన..

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 21: విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ది స్టూడెంట్ సర్వీస్ గిల్డ్ హై స్కూల్ ప్రిన్సిపాల్ నాచం సుధాకర్ అన్నారు. చాదర్‌ఘాట్‌లోని ప్రాథమిక పాఠశాలలో వైజ్ఞానిక, సాంస్కృతిక ప్రదర్శనను విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చార్మినార్ మండల ఉపవిద్యాధికారి నెహ్రూబాబా, ఎస్సీ కర్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ ఆనంద్, ఎస్ఐ కృష్ణమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరాగాంధీ, ప్రధాని నరేంద్రమోదీ 210మంది ప్రముఖుల వేషధారణతో వారి జీవిత విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బిల్‌కిస్ ఫాతిమా, అధ్యాపకులు కృష్ణమోహన్, హనుమాన్లు, రవీందర్ రావు, ఫాతిమా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

శనివారం నుంచి షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని సాయిబాబా ఆలయం

సైదాబాద్, ఫిబ్రవరి 21 : సైదాబాద్ లక్ష్మీనగర్ కాలనీలోని షిర్డీ సాయిబాబా మందిరం 22వ వార్షిక మహోత్సవాన్ని, శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అష్టమ (8)వ వార్షికోత్సవాలను శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజులపాటు వైభవంగా నిర్వహిస్తున్నట్లు షిర్డీ సాయిసేవా సమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.

గడ్డిఅన్నారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎంఎల్ఆర్ గుప్తా

ఎల్బీనగర్, ఫిబ్రవరి 21: గడ్డిఅన్నారం ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఎంఎల్ఆర్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని చీఫ్ ఎన్నికల అధికారి చిదర రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడ్డిఅన్నారం ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

విద్యార్థులు నూతన అంశాలపై ఆలోచన చేయాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 21: విద్యార్థులు చదువుతోపాటు కొత్త కొత్త అంశాలపై ఆలోచన చేయాలని దేవరకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి సూచించారు. బుధవారం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోత్స్నప్రభ ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాజెక్టులో భాగంగా రీసెర్చ్ మెథడాలజీ అంశంపై వాణిజ్య విభాగం విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల మనోవికాసానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగ అధిపతి డాక్టర్ ఇంతియాజుద్దీన్ ఫారుఖీ, డాక్టర్ ఈ.శంకర్, డాక్టర్ ఎస్.ధనరాజ్, డాక్టర్ ఎస్.సుబ్రహ్మణ్యం, డాక్టర్ జి.సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవిని సన్మానిస్తున్న హయత్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.జ్యోత్స్నప్రభ, అధ్యాపకులు

ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న అధికారుల బృందం

గ్రామాల్లో పర్యటించిన ఎన్ఐఆడీ అధికారులు

కందుకూరు, ఫిబ్రవరి 21 : మండల పరిధిలోని ముచ్చర్ల, దాసర్లపల్లి గ్రామాల్లో ఎన్ఐఆర్‌డీ అధికారుల బందం పర్యటించారు. ఎన్ఆర్ఐడీ రాజేంద్రనగర్‌లో 3రోజులగా శిక్షణ పొందుతున్న అధికారుల బృందం శిక్షణలో భాగంగా ముచ్చర్ల గ్రామానికి చేరుకొని జాతీయ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న ఫాం ఫండ్ పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలతో ప్రత్యక్షంగా మాట్లాడి పథకం అమలు ఏ విధంగా జరుగుతుందో తెలుసుకున్నారు.అనంతరం దాసర్లపల్లి గ్రామానికి చేరుకొని డ్వాక్రా మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి జీవనోపాధికి చేపడుతున్న కార్యక్రమాలను తెలుసుకున్నారు.

PUBLIC NOTICE

The general public here by informed that my client **M/S. SRI. VENKATESHWARA ENGINEERING WORKS, (REGD. NO. 1943 OF 2016)**, Represented by its Managing Partner: **Sri. M. SRIKANTH, S/o. M. KRISHNA,** aged about 34 years, Occupation: Business, R/o. H. No. 3-8-305, Plot No. 33, Chandrapuri Colony, Auto Nagar, Mansoorabad, Ranga Reddy District, Telangana State. We are intending to purchase in FAVOUR of **M/S. SRI. VENKATESHWARA ENGINEERING WORKS,** the Open Land bearing **Plot No. 7, admeasuring 500 Sq. Yards,** or 418.052 Sq. Mtrs., in Block No.13, in **Survey No.96/1/A,** Situated at BAGH HAYATHNAGAR VILLAGE, HAYATHNAGAR MANDAL, **Auto Nagar, Ranga Reddy District, Telangana State,** under GHMC of Hayathnagar Circle, **bounded by:** North: 40' Wide Road, South: Plot No's 4 & 5, East: Plot No.8, West: Plot No.6, with its Owner namely **Sri. K. RAJU @ K. RAJEEV @ K. RAJIV, S/o. Late. K. KISHAN,** aged about 55 years, Occ: Business, R/o. H. No. 2-2-186/18/3, Ramakrishna Nagar, Near Ramakrishna Community Hall, Bagh Amberpet, Hyderabad, Telangana State, **Pan No. ACBPK9861C,** Aadhaar No. xxxx xxxx 8707, of valuable sale consideration amount, and said property is not mortgaged or charged with any financier and the property is free encumbrances. Hence any Financial Intuitions/ Nationalized Banks/ Govt. Authority/ Statutory Body/ Undertaking/ Person(s) is/are having any charge, claim, interest, right, sale, gift, lease, inheritance, Exchange, Mortgage, Lien, Trust, Possession, Easement, Attachments, or otherwise howsoever of whatsoever nature in respect of the above said property or above said transactions shall intimate us in writing along the supporting documents, If anybody is having objection with regard to the sale of the property then they shall contact the undersigned with relevant documents within in (7) Seven days of this Publication, otherwise the parties will proceed for the registration of the said schedule property. Thereafter no objection will be entertained.

Sd/- **P. JANARDHAN,** Advocate
Off: H. No. 5-4-1689/1/N, Shop No.11.
S.R.O. Building, Vanasthalipuram,
Ranga Reddy District, Telangana State.
Cell: 9391023823.